
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పల్నాడు జిల్లా వార్తలు
5
ఆదివారం 16 నవంబరు 2025





స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞలో పాల్గొన్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, అధికారులు



- కోటప్పకొండ అభివృద్ధికి డీపీఆర్ సిద్ధం చేయాలి
- పర్యాటక అభివృద్ధిపై కలెక్టర్ కృతికా శుక్లా సమీక్ష

అమరావతిలో బుద్ధుని విగ్రహం ఆధునికీకరణ

నరసరావుపేట, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): అమరావతిలోని 125 అడుగుల బుద్ధుని విగ్రహాన్ని ఆధునికీకరించనున్నట్లు కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. కోటప్పకొండ అభివృద్ధిపై డీపీఆర్ సిద్ధం చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. క్యాంప్ కార్యాలయంలో శనివారం జిల్లాలోని పర్యాటక కేంద్రాల అభివృద్ధిపై ఆమె సమీక్షించారు. పర్యాటక ప్రాజెక్టుల స్థితిగతులు, భవిష్యత్తు మౌలిక సదుపాయాలు, వసతుల కల్పనపై చర్చించారు. పర్యాటక శాఖ స్వదేశీ దర్శన్‌లో భాగంగా సాగర్ వద్ద వరల్డ్ క్లాస్ బుద్ధిస్ట్ హెరిటేజ్ సెంటర్, గుత్తికొండ బిలం రహదారి, ఎత్తిపోతల వాటర్ ఫాల్స్ వద్ద జిప్ సైకిల్, జిప్ లైన్ పనులు పురోగతిని తెలుసుకు న్నా రు. నాగార్జునసాగర్ వద్ద టెంట్ సిటీ, బుద్ధిస్ట్ అకాడమీ, కొండవీడు ఘాట్ రోడ్డు ప్రారంభం వద్ద పర్యాటక వసతి భవనం నిర్మాణానికి అవసరమైన భూమిని కేటాయించాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అమరావతి పట్టణంలోని నూనె గుండం చెరువు, కాలచక్ర మ్యూజియం అభివృద్ధికి నిధులు సమీకరణ, వాటిని త్వరితగతిన ఆధునికీకరించి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావా లని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కోటప్పకొండ అభివృద్ధికి పర్యాటక శాఖ ద్వారా 'సాస్కి' స్కీం నిధులు తీసుకొచ్చేందుకు.. దైద బిలం పర్యాటక అభివృద్ధికి అధికారులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. సమావేశంలో పర్యాటక అభివృద్ధి సంస్థ విజయవాడ డివిజనల్ మేనేజర్ చైతన్య, జిల్లా అధికారి నాయుడమ్మ, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డీఈ శ్రీనివాసరావు, కోటప్పకొండ ఈవో చంద్రశేఖర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కృతికా శుక్లా

పంచాయతీ పాలన ప్రక్షాళన

పంచాయతీల పాలనను ప్రభుత్వం ప్రక్షాళన చేసింది. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంది. పాలన విధానంలో మార్పులు తీసుకొచ్చింది. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు క్లస్టర్ పాలనకు ముగింపు పలికింది. దీని స్థానంలో పంచాయతీలకు గ్రేడ్‌లు కేటాయించింది. ఆదాయం, జనాభా ఆధారంగా ఈ గ్రేడ్‌ల విధానం అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం అధికార సిబ్బందిని కేటాయించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పల్నాడు జిల్లాలో 529, గుంటూరు జిల్లాలో 257, బాపట్ల జిల్లాలో 461 పంచాయతీలకు గ్రేడ్‌లు కేటాయించారు.



అమలులోకి.. గ్రేడింగ్ విధానం

- ముని్సపాలిటీ తరహాలో విభాగాలు
- ఉమ్మడి జిల్లాలో 42 పంచాయతీలకు స్పెషల్ గ్రేడ్
- పంచాయతీ అభివృద్ధి అధికారులుగా కార్యదర్శులు
- మరింత చేరువగా ప్రజలకు సేవలు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ఇప్పటి వరకు మైనర్, మేజర్ పంచాయతీలు ఉండేవి. కొన్ని మైనర్ పంచాయతీలకు ఒక మేజర్ పంచాయతీని కలిపి క్లస్టర్ పంచాయతీగా చేశారు. ఈ విధానం 2010 నుంచి అమల్లోకి వచ్చింది. క్లస్టర్ పాలన తొలగించి.. గ్రేడింగ్ పాలనను కూటమి ప్రభుత్వం తీసుకొచ్చింది. మూడేళ్ల సరాసరి ఆదాయాన్ని ప్రాతిపదికగా గ్రేడ్‌లు కేటాయించింది. మూడేళ్లలో రూ.కోటి ఆదాయం దాటిన పంచాయతీని స్పెషల్ గ్రేడ్ కింద చేర్చారు. 4 వేల నుంచి 10 వేలలోపు జనాభా ఉండి రూ.50 లక్షల నుంచి రూ.కోటి లోపు ఆదాయం ఉన్న పంచాయతీలను గ్రేడ్ -1 కిందకు తీసుకొచ్చారు. 2 వేల నుంచి 4 వేల లోపు జనాభా ఉన్న పంచాయతీలను ఆదాయంతో సంబం.దం లేకుండా గ్రేడ్ -2, 2 వేల లోపు జనాభా ఉన్న పంచాయతీలను గ్రేడ్ -3 కింద ఎంపిక చేశారు. పంచాయతీల గ్రేడ్‌ల విధానానికి ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. గ్రేడ్‌ల విధానం అమల్లోకి రావడంతో పంచాయతీల్లో సిబ్బంది పెరగడంతో పాటు పల్లె వాసులకు మెరుగైన సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

జిల్లా	స్పెషల్‌గ్రేడ్	గ్రేడ్ -1	గ్రేడ్ -2	గ్రేడ్ -3
పల్నాడు	13	169	111	236
బాపట్ల	16	126	102	217
గుంటూరు	13	80	56	108

ముని్సపాలిటీ తరహాలో.. పంచాయతీ విభాగాలు..

మునిసిపాలిటీల తరహాలో గ్రామ పంచాయతీల్లో పలు విభాగాలను ఏర్పాటు చేసి.. వాటి ద్వారా మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకురానున్నారు. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, గ్రామీణ ప్రణాళిక, వీధి లైట్లు, ఇంజనీరింగ్ రెవెన్యూ (మిగతా 7వ పేజీలో)



మాట్లాడుతున్న కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ కృష్ణారావు

మార్చి కల్లా రోడ్డు ప్రమాదాలను నివారించాలి

కలెక్టర్ కృతికా శుక్లా

నరసరావుపేట, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): వచ్చే మార్చి కల్లా అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో రోడ్డు ప్రమాదాల ను పూర్తిగా తగ్గించాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం జరిగిన రహదారి భద్రత కమిటీ సమన్వయ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ప్రమా దాల నివారణకు కఠినంగా నిబంధనలు అమలు చేయాల న్నారు. ఇందుకు అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రహదారులు, భవనాల శాఖ అధికారి గీతారాణి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన అంశాలను వివరించారు. ఎస్పీ బి.కృష్ణారావు రోడ్డు ప్రమాదాల డేటాను వివరించారు. నివారణ చర్యలను సూచించారు. అనంతరం రహదారి భద్రతకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ బి .కృష్ణారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధులత, ఆర్టీసీ ఆర్ఎం రజితకుమారి, డీఎంహెచ్‌వో డాక్టర్ రవి, మునిసిపల్ కమిషనర్ జస్వంత్‌రావు, రవాణా, ఎక్సైజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రానికి వచ్చిన పత్తిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రవీణ్

రైతులతో ఉదాసీనంగా ఉండాలి

- పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభంలో ఎమ్మెల్యే ప్రవీణ్

క్రోసూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): సీసీఐ కొనుగోలు కేంద్రానికి వచ్చిన పత్తి నాణ్యత, తేమ విషయంలో అధికారులు కొంత ఉదాసీనంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కోరారు. శనివారం క్రోసూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఎనిమిది నుంచి 12 శాతం తేమ ఉన్న పత్తినే కొనుగోలు కేంద్రానికి తీసుక రావాలని నిబంధనలు సూచిస్తున్నప్పటికీ రైతుల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని అధికారులు కొంత సడలింపు ఇవ్వాలని కోరారు. 18 శాతం తేమ ఉండేలా.. రైతులు కోరుతున్నారని, ఈ విషయంలో తన వంతు కృషి చేస్తానని భాష్యం భరోసా ఇచ్చారు. రైతులు కూడా సాధ్యమైనంత వరకు నాణ్యమైన పత్తిని కేంద్రాలకు తీసుకొచ్చి.. మంచి రేటు పొందాలని సూచించారు. కాటన్ బయ్యర్ ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ రైతులు సోమవారం నుంచి కపాస్ కిసాన్ యాప్‌లో తమ స్లాట్లను బుక్ చేసుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా అధికారులతో కలసి కొనుగోలు కేంద్రానికి వచ్చిన పత్తిని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో షేక్ జానీ, మాజీ చైర్మన్ కాశయ్య, గ్రంథాలయ పరిషత్ డైరెక్టర్ నాగేశ్వరరావు, టీడీపీ నేతలు మొగల్ జాన్, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఖాతాలో.. కాసులు!



పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదలయ్యాయి. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో రూ.70.04 కోట్లు పంచాయతీల వారీగా బ్యాంకు ఖా తాలకు ప్రభుత్వం జమ చేయనుంది. నిధుల విడుదలతో పంచాయతీల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి వెసులుబాటు కలిగింది.

- ఆర్థిక సంఘం నిధులు జమ
- ఉత్తర్వులిచ్చిన పంచాయతీ రాజ్ శాఖ
- ఉమ్మడి జిల్లాలకు రూ.70 కోట్లు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం ద్వారా 2025-26 సంవత్సరానికి మొదటి విడత నిధులను గత నెలలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధులను పంచాయతీలకు జమ చేస్తున్నట్లు శుక్రవారం పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు విడుదల చేసింది. జనాభా ప్రాతిపదికన పంచాయతీల ఖాతాల్లో నిధులు జమ కానున్నాయి. ఇందులో భాగంగా పల్నాడు జిల్లాకు రూ.31 కోట్లు, బాపట్ల జిల్లాకు రూ.23 కోట్లు, గుంటూరు జిల్లాకు రూ.16 కోట్లు నిధులు విడుదలయ్యాయి. 60 శాతం టైడ్, 40 శాతం అన్‌టైడ్ నిధులుగా విడుదలయ్యాయి. టైడ్ నిధులను ఓడీఎఫ్ నిర్వహణ, ఇంటింటి నుంచి చెత్త సేకరణ, తాగు నీటి సరఫరా, రహదారులు వంటి పనులకు ఖర్చు చేసేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. ఈ నిధులను నిబంధనల మేరకు ఖర్చు చేయాలి. ఇందుకు సంబంధించిన లెక్కలు పక్కాగా ఉండాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో సూచించింది.

నిధుల ఖర్చు ఇలా..

ఆర్థిక సంఘం నిధులు విడుదలైన ప్రతిసారీ పంచాయతీల విద్యుత్ బకాయిలకు కొంత మొత్తాన్ని చెల్లించాలని ప్రభుత్వం ఆదేశిస్తోంది. అదే తరహాలో ఇప్పుడూ అన్‌టైడ్ గ్రాంటు రూ.28.21 కోట్లలో పది శాతం విద్యుత్ బకాయిలకు కచ్చితంగా చెల్లించాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. మరో పది శాతం నిధులను ఎల్ఈడీ వీధి దీపాల నిర్వహణకు, 20 శాతం నిధుల్లో కాంట్రాక్ట్ సిబ్బంది వేతనాలు, కంప్యూటర్ల కొనుగోలు, స్టేషనరీ ఇతర సామగ్రి కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించింది. పాఠశాల భవనాల మరమ్మతులు, తాగునీటి వసతి, ఆట స్థలాల అభివృద్ధి వంటి పనులకు ఖర్చు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. నిధులు విడుదల కావడంతో పంచాయతీల పాలక వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. పంచాయతీలకు ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయడం పట్ల ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారుడు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పంచాయతీలను బలోపేతం చేస్తోందన్నారు.

వీరారాధన ఉత్సవాలకు ఆహ్వానం





ఎస్పీ, కలెక్టర్ లను ఆహ్వానిస్తున్న పీఠాధిపతి, అధికారులు

విజయపురిసౌత్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): కారంపూడిలో ఈ నెల 19 నుంచి ప్రారంభం కానున్న వీరారాధన ఉత్సవాలకు విచ్చేసి.. బ్రహ్మనాయుడు ఆశించిన సర్వమత సమ్మేళన చాపకూడును ప్రారంభించాలని కలెక్టర్ కృత్తికా శుక్లా, ఎస్పీ బి.కృష్ణారావుకి ఆహ్వానం అందింది. పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ అయ్యవారు, పీఠం నిర్వాహకుడు బొగ్గరం విజయకుమార్ అయ్యవారు, తహసీల్దారు వెంకటేశ్వర్లు నాయక్, ఎంపీడీవో గంటా శ్రీనివాసరెడ్డి, ఈవోపీఆర్డీ కసిన్యా నాయక్ శనివారం నరసరావుపేటలోని వారి కార్యాలయాల్లో కలిసి ఆహ్వాన పత్రికలను అందజేశారు.

స్పోర్ట్స్ కోటాను సద్వినియోగం చేసుకోవాలి

అంతర్ జిల్లా కబడ్డీ పోటీలు ప్రారంభించిన చీఫ్ విప్ జీవీ

వినుకొండ టౌన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్య, ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటాను 2 నుంచి 3 శాతానికి పెంచిందని.. దీనిని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని వినుకొండ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 69వ అంతర్ జిల్లా బాలుర, బాలికల కబడ్డీ టోర్నమెంట్‌ను శనివారం జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. అనంతరం కాసేపు క్రీడాకారులతో కబడ్డీ ఆడి ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ఆటల పట్ల ఆసక్తి పెంచుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఉత్తమ పౌరులుగా రేపటి తరాన్ని తీర్చిదిద్దాలని మంత్రి నారా లోకేశ్ విద్యావిధానంలో సమూల మార్పులు తీసుకొస్తున్నారని పేర్కొన్నారు. తాను కూడా చిన్నప్పుడు కబడ్డీ క్రీడాకారుడినని.. జోన్ స్థాయి వరకు ఆడినట్లు ఆయన వెల్లడించారు. గత ప్రభుత్వంలో ఆడుదాం ఆంధ్రా అంటూ.. రూ.కోట్లు దోపిడీ చేశారని విమర్శించారు. బంగారు పతకం సాధించిన గద్దె హరీష్‌ను అభినందించి, రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ప్రారంభోత్సవంలో నాగులవరం పీడీ ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శించిన కోలాటం క్రీడాకారులను విశేషంగా ఆకట్టుకుంది. డీఎస్‌డీఓ నరసింహారెడ్డి, ఎస్‌జీఎఫ్ క్రీడల పరిశీలకులు హజీరాబేగం, సెక్రటరీ సురేష్, ముని్సపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, అండర్ -19 క్రీడల అధికారి నరసింహారావు, త్రిపురాపురం డీసీ గంగినేని రాఘవ, సౌదగర్ జానీబాషా, పత్తి పూర్ణ, బొంకూరి రోశయ్య, అయూబ్‌ఖాన్, అజీజ్, లయోలా స్కూల్ హెచ్‌ఎం అవినాష్, పెమ్మసాని నాగేశ్వరరావు, గోవిందరాజులు, పీడీలు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి కబడ్డీ ఆడుతున్న ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

- ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంటేనే.. ఆరోగ్యంగా ఉంటామని ఎమ్మెల్యే యరప తినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం స్థానిక లెనిన్‌నగర్‌లో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి నినాదం మేరకు.. ప్రతి కార్యక్రమానికి గుర్తుగా ఓ మొక్కను నాటాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. లెనిన్‌నగర్‌లో 2014కు ముందు నడిచేందుకు కూడా వీలు లేని విధంగా రోడ్లు ఉన్నాయని 2019కి ముందు ఈ ప్రాంతమంతా సిమెంట్ రోడ్లు వేయడం జరిగిందన్నారు. అనంతరం ముని్సపల్ కార్మికులు, స్థానికు లతో ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడారు. అధికారులతో కలిసి స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. పాఠశాల విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ముని్సపల్ చైర్మన్ సుబ్బారావు, కమిషనర్ శ్రీనివాసులు, తహసీల్దార్ మధుబాబు పాల్గొన్నారు.

చురుగ్గా రహదారి నిర్మాణ పనులు



జూల'కంటిలో పడింది'.. రూపుమారుతోంది!

విజయపురిసౌత్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ఆరు దశాబ్దాల ఆ కాలనీ.. రహదారిద్ర్యాన్ని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తీరుస్తున్నారు. గత ఎన్నికల సమయంలో బ్రహ్మానందరెడ్డి నాగార్జున సాగర్ క్యాంపు మత్స్యకారుల కాలనీలో పర్యటించారు. గోతులు, ముళ్ల చెట్లతో ఉన్న రోడ్లను చూసి చలించిపోయారు. ఎమ్మెల్యేగా గెలుపొందగానే కాలనీకి నూతన రహదారులను ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చారు. మాట ప్రకారం సాగర్ కాలనీ అభివృద్ధికి రూ.5 కోట్లు నిధులు మంజూరయ్యేలా కృషి చేశారు. రహదారి నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో మత్స్యకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పంట కోత ప్రయోగాలతో.. దిగుబడి అంచనా

నరసరావుపేట రూరల్, నవంబరు15 (ఆంధ్రజ్యోతి): పంట కోత ప్రయోగాలు.. దిగుబడిని అంచనా వేయడానికి, వ్యవసాయ ప్రణాళిక, పంట బీమా నిర్ణయాలకు.. ప్రభుత్వం విధాన రూపకల్పనకు ఉపయోగపడతాయని జిల్లా వ్యవసాయాధికారి ఎం.జగ్గారావు తెలిపారు. పంటల బీమా - ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన 2025 - 26కి సంబంధించి పంటకోత అంచనా ప్రయోగాల వివరాలపై మండల స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం శనివారం నరసరావుపేటలో నిర్వహించారు. డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ డి.సూర్యకుమారి పాల్గొని.. జిల్లాలో ఖరీఫ్, రబీ సీజన్లలో నిర్వహించాల్సిన పంటకోత ప్రయోగాలు.. ఏపీ సీఎఫ్ఎస్ఎస్, ఎన్‌సీఐపీ యాప్స్‌లో వివరాల నమోదు విధానంపై అవగాహన కల్పించారు. గురజాల డివిజనల్ గణాంక అధికారి అయూబ్, ఎస్ఎస్ఎస్ స్టాటిస్టికల్ ఆఫీసర్ డి.హనుమంతరావు సర్వే చేయా ల్సిన పంటల వివరాలు తెలియజేశారు.



కోటప్పకొండ ప్రధాన రహదారిని తవ్వేసిన ప్రదేశం

తవ్వేశారు.. మరిచారు

నరసరావుపేట, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండ రహదారి అధ్వానంగా తయారైంది. పైపులైన్ మర మ్మతుల కోసం కొండ దిగువున ప్రధాన రహదారిని మూడు రోజుల క్రితం తవ్వేశారు. అయితే.. పైపులైన్‌కు మరమ్మతులు నిర్వహించి యుద్ధప్రాతిపదికన రహదారిని పునరుద్ధరించడాన్ని అధికారులు విస్మరించారు. కార్తిక మాసం పురస్కరించుకుని కొండకు ఆది, సోమవారాల్లో వేలాదిగా భక్తులు తరలి వస్తారు. ఈ గొయ్యి వల్ల భక్తుల వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కనీసం సోమవారానికి రహదారిని పునరుద్ధరించాలని భక్తులు కోరుతున్నారు.

గుంటూరు మీదుగా ప్రత్యేక రైళ్లు 7



MEGA STAR AS COWBOY
Grand Re-Release
ON 21ST NOVEMBER
4K 5.1 Digital
SANDHYA 70 MM ఆర్టీసీ క్రాస్ రోడ్స్
Booking Opens Today



DR. NAGESHWAR RAO PUJARI PRESENTS
A WIN ORIGINAL PRODUCTION
రాజు Weds రాంబాయి
NOVEMBER 21st RELEASE IN THEATERS
WRITTEN & DIRECTED BY SAILU KAAMPATI
PRODUCED BY VENU UDUGULA, RAHUL MOPIDEVI



GULSHAN KUMAR, BHUSHAN KUMAR & T-SERIES FILMS PRESENTS
TRAILER LAUNCH EVENT
ON 18TH NOV, 5PM ONWARDS
@KURNOOL OUT DOOR STADIUM
DRONE SHOW
FIRST TIME EVER IN TELUGU CINEMA & KURNOOL
ANDHRA KING తాలూకా
MAHESH BABU .P
NAVEEN YERNENI Y RAVI SHANKAR
BIOPIC OF A FAN
IN THEATRES 28TH NOV WORLDWIDE



SRI LAKSHMI JYOTHI CREATIONS
WORLDWIDE IN THEATRES NOV 21
ACTION KING ARJUN
AISHWARYA RAJESH
మఫ్టీ పోలీస్
WRITTEN & DIRECTED BY DINESH LAKSHMANAN
PRODUCED BY G ARULKUMAR
TAMIL - TELUGU - KANNADA - MALAYALAM



ప్రేమంటే
Thrill-u Praptirasthu!
IN CINEMAS 21ST NOV, 2025 WORLDWIDE



సిస్టర్ రాణి మరియ గారి యదార్థ గాథ:
ద ఫేస్ ఆఫ్ ద ఫేస్లెస్ (క్షమాపణ గాథ) తెలుగు లో...
2024 ఆస్కార్ అవార్డు కోసం నామినేట్ చేయబడిన చిత్రం
THE FACE OF THE FACELESS
ద ఫేస్ ఆఫ్ ద ఫేస్లెస్
SHAISON P. OUSEPH
SANDRA D'SOUZA RANA
RANJAN ABRAHAM
2024 సంవత్సర ఉత్తమ క్రైస్తవ చిత్రం
123 అంతర్జాతీయ అవార్డులు
TRI LIGHT
నవంబర్ 21 విడుదల



ANYUKTH RAM PICTURES
WORLD WIDE RELEASE
DECEMBER 12 2025
CH. RAMA RAO'S
ఘంటసాల THE GREAT
PRODUCER Mrs CH. PHANI
DIRECTOR CH. RAMA RAO
KARRI BALAJI VASU RAO SALURI VENU MURALIDHAR .V DR. SHYAM KUMAR .P



RETRO BLOCKBUSTER
SPIRIT MEDIA AND WAYFARER FILMS PRESENT
DULQUER SALMAAN IN
కాంత
WRITTEN & DIRECTED BY SELVAMANI SELVARAJ
IN CINEMAS NOW

సివిల్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తులు

నరసరావుపేట కల్చరల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ద్వారా సివిల్ సర్వీసు ప్రిలిమినరి, మెయిన్స్ పరీక్షలకు విజయవాడలోని బీసీ స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు శనివారం పల్నాడు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు బయోడేటా, రెండు ఫోటోలతో పాటు సంబంధిత ధ్రువీకరణ పత్రాలను జిల్లా బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో ఈ నెల 25వ తేదిలోగా అందజేయాలన్నారు. ఇతర వివరాలకు 9030453891, 7660937002 నంబర్లలో సంప్రదించాలని కలెక్టర్ కోరారు.

లక్ష్యసాధనకు ప్రణాళిబద్ధంగా కృషి చేయాలి

● నైపుణ్యాభివృద్ధి సంస్థ ఈడీ గడ్డిపాటి అనిల్‌కుమార్

గుంటూరు(విద్య), నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులు, గురువులు గర్వించేలా విద్యార్థులు జీవితంతో రాణించాలని అప్పుడే ఆత్మసంతృప్తి కలుగుతుందని నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గడ్డిపాటి అనిల్‌కుమార్ అన్నారు. శనివారం రింగ్ రోడ్డులోని భాష్యం బ్లూమ్స్ సెకండరీ క్యాంపస్‌లో స్పోర్ట్స్ మీట్ ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విజయంతో ఆనందం, సంతృప్తి కలుగుతాయని, అలాగే విజయం ఎంతో మందికి ప్రేరణను, స్ఫూర్తిని అందిస్తుందన్నారు. విద్యార్థులు ఆత్మనూన్యతను వీడి ఉన్నత లక్ష్యం కోసం కృషి చేయాలన్నారు. సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంటూ ధైర్యాన్ని పెంపొందించుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. తొలుత భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణతో కలిసి స్పోర్ట్స్ మీట్, భాష్యం బ్లూమ్స్ జెండాలను ఆవిష్కరించి క్రీడా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో భాష్యం బ్లూమ్స్ జడ్ఈవో వరలక్ష్మి, ప్రిన్సిపాల్ గిరిజారాణి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న గడ్డిపాటి అనిల్ కుమార్, చిత్రంలో భాష్యం రామకృష్ణ తదితరులు

పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం

● పర్యావరణ ఇంజనీరు నజీనా బేగం

గుంటూరు(తూర్పు), నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): పరిసరాలు శుభ్రంగా ఉంటే ఆరోగ్యం మన తోడు ఉంటుందని జిల్లా పర్యావరణ ఇంజనీరు నజీనా బేగం అన్నారు. గుంటూరు ఆర్ అగ్రహారం కర్నూరపు వెంకట నారాయణ డిగ్రీ కళాశాలలో శనివారం జరిగిన స్వర్ణ ఆంధ్రా-స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో పాల్గొని వ్యక్తిగత, సామాజిక శుభ్రత అనే అంశంపై ఆమె ప్రసంగించారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు సామాజిక శుభ్రత ముఖ్యమన్నారు. చేతులను శుభ్రం చేసుకోవడం, శుభ్రమైన ఆహారం, నీరు తీసుకోవడమే వ్యక్తిగత పరిశుభ్రత అని, వ్యర్థాలను సక్రమంగా పారవేయడం, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, రోడ్లపై ఉమ్మకుండా ఉండటం వంటివి పరిసరాల శుభ్రత అని అన్నారు. వ్యక్తిగత, పరిసరాల శుభ్రతలను అలవాటుగా మార్చుకుంటేనే స్వచ్ఛ ఆంధ్రా లక్ష్యం సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులు స్వచ్ఛ ఆంధ్రలో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం వ్యక్తిగత, సామాజిక శుభ్రత అనే అంశంపై జరిగిన వక్తృత్వ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్ శ్రీనివాసరావు, పర్యావరణ కోఆర్డినేటర్ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, పాల్గొన్న పర్యావరణ ఇంజనీరు నజీనా బేగం

పురుగుల మందు తాగి ఎరువుల వ్యాపారి మృతి

యడ్లపాడు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): పురుగుల మందు తాగి ఎరువుల వ్యాపారి మృతిచెందిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, చినగంజాం మండలం గోనసపూడి గ్రామానికి చెందిన పోద సురేష్ బాబు (45) కర్ణాటకకు చెందిన కె.సతీష్, కె.గోవిందరెడ్డితో కలసి కర్ణాటకలోని విజయపురజిల్లా ముద్దేబిహార్‌లో ఫర్టిలైజర్స్ వ్యాపారం చేస్తున్నాడు. క్యాన్సర్‌తో బాధపడుతున్న తల్లి లక్ష్మికి చికిత్స చేయించేందుకు నెల రోజుల కిందట గుంటూరు వచ్చాడు. ఈ క్రమంలో ఈ నెల 12న కర్ణాటకకు చెందిన సతీష్, గోవిందరెడ్డి మరో ఇద్దరు జగదీష్, గిరీష్‌తో కలసి గుంటూరు వచ్చారు. వారితో కలిసి సురేష్ కారులో ఇంకొల్లు బయలుదేరాడు. ఈ క్రమంలో ఏమైందో తెలీదు కాని కారులోనే సురేష్ పురుగుల మందు తాగగా సహచరులు కొండ్రుపాడులోని కాటూరి ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్సపొందుతూ సురేష్‌బాబు 14న మృతిచెందాడు. భార్య స్వాతి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


పోద సురేష్‌బాబు (ఫైల్ ఫొటో)

పరకామణి దొంగలు తప్పించుకోలేరు

● ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): తిరుమల వేంకటేశ్వరస్వామి పరకామణి దొంగలు తప్పించుకోలేరని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. శనివారం పిడుగురాళ్ల పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. పరకామణి దొంగతనంపై ఫిర్యాదు చేసిన సీఐ శుక్రవారం హత్యకు గురికావడం అనుమానంగా ఉందన్నారు. టీటీడీలో కల్తీ నెయ్యి విషయంలో మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పాత్ర ఉందని అనుమానం వ్యక్తం చేశారు. నిజాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తాయన్నారు. విశాఖ సమ్మిట్‌లో కూటమి ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతోనే పారిశ్రామికవేత్తలు ఎంవోయూ కుదుర్చుకుంటున్నారని చెప్పారు. గురజాలలో శాంతి కమిటీలను ఏర్పాటు చేసి గ్రామాలలో క్రమక్రమంగా ఫ్యాక్షన్‌ను తగ్గించడం వల్లే ఇప్పుడు పిల్లలు విదేశాలలో ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. నడికూడిలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలను త్వరలో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సందర్శించనున్నారని, పిడుగురాళ్లలో డిగ్రీ కళాశాల కూడా త్వరలో మంజూరు కానుందని యరపతినేని చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ కేవీ సుబ్బారావు, షేక్ బాబావలి, తురకా వీరాస్వామి, కామిశెట్టి రమేష్, మేకల సాంబశివరావు, జొన్నలగడ్డ శ్రీను, మందా డేవిడ్, దేవళ్ల రాంబాబు, దూదేకుల ఖాశింసైదా తదితరులు పాల్గొన్నారు.

యువకుడిపై పోక్సో కేసు

నాదెండ్ల, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మైనర్ బాలికకు మాయ మాటలు చెప్పి కిడ్నాప్ చేసిన సంఘటనకు సంబంధించి ఒక యువకుడిపై నాదెండ్ల పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. ఎస్ఐ పుల్లారావు తెలిపిన వివరాల ప్రకారం, మండలంలోని కనపర్రు గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలిక నరసరావుపేటలోని ఓ ప్రైవేటు పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. గత నెల 7వ తేదీన ఇంట్లో ఉన్న మైనర్ బాలికను అర్ధరాత్రి సమయంలో నరసరావుపేటకు చెందిన బాలు అనే యువకుడు మాయ మాటలు చెప్పి కిడ్నాప్ చేశాడు. ఈ క్రమంలో బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు యువకుడి పై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పుల్లారావు తెలిపారు.

ప్రతి ఇల్లు ఓ పవర్ జనరేటరే

● ఏపీసీపీడీసీఎల్ జిల్లా ఎస్ఈ విజయ్‌కుమార్

రెంటచింతల, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): సూర్యఘర్ పథకంతో ప్రతి ఇంటిని ఓ పవర్ జనరేట్‌గా మార్చుకోవచ్చని జిల్లా ఏపీసీపీడీసీఎల్ ఎస్ఈ ప్రత్తిపాటి విజయ్‌కుమార్ అన్నారు. రెంటచింతల విద్యుత్ సబ్‌స్టేషన్‌లో జరుగుతున్న రీవ్యాప్ట్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం (ఆర్డీఎస్ఎస్) పనులను శనివారం విజయ్‌కుమార్ పరిశీలించి మాట్లాడుతూ, అధిక విద్యుత్ బిల్లులు చెల్లించే వారంతా సౌర విద్యుత్ వైపు అడుగులు వేయాలన్నారు. సోలార్ పవర్ ఏర్పాటుకు ఒక కిలోవాట్‌కు రూ.30 వేలు, 2 కిలోవాట్లకు రూ.60 వేలు, 3 కిలోవాట్లకు రూ.78 వేల వరకు రాయితీ వర్తిస్తుందన్నారు. ఒకసారి ఏర్పాటు చేసుకుంటే 25 సంవత్సరాల వరకు వినియోగంలో ఉంటుందని విద్యుత్ బిల్లులు ఆదా కావడంతో పాటు మిగులు విద్యుత్‌ను డిస్కంలకు విక్రయించవచ్చన్నారు. పల్నాడు జిల్లావ్యాప్తంగా 1162 మందికి సోలార్ ప్యానెల్స్‌ను ఏర్పాటుచేశామని తెలిపారు. మాచర్ల, వెల్దుర్తి, దుర్గి, కారంపూడి మండలల్లో సోలార్ పవర్ ప్లాంట్‌లు ఏర్పాటుకు లైన్ క్లియరైందన్నారు.


విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఆర్డీఎస్ఎస్ పనులను పరిశీలిస్తున్న ఏపీసీపీడీసీఎల్ జిల్లా ఎస్ఈ విజయ్‌కుమార్

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.6.00 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

గుంటూరు మీదుగా ప్రత్యేక రైళ్లు

గుంటూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల రద్దీ దృష్ట్యా గుంటూరు మీదుగా నాందేడ్, తిరుచిరాప్పల్లి ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు సదరన్ రైల్వే శనివారం ఒక ప్రకటనలో తెలియజేసింది. రైలు నంబరు 07615 నాందేడ్-తిరుచిరాప్పల్లి ప్రత్యేక రైలు ఈ నెల 18వ తేదీ నుంచి డిసెంబరు 30వ తేదీ వరకు ప్రతి మంగళవారం నడపనున్నట్లు పేర్కొంది. ఈ రైలు నాందేడ్‌లో ప్రతి మంగళవారం మధ్యాహ్నం 3.20కి బయలుదేరి అర్ధరాత్రి దాటాక 12.35కి నడికుడి, 1.30కి సత్తెనపల్లి, 2.15కి గుంటూరు, 3.15కి తెనాలి, 3.50కి బాపట్ల, 4.05కి చీరాల, బుధవారం సాయంత్రం 6 గంటలకు తిరుచిరాప్పల్లి చేరుకుం టుందని తెలిపింది. అలాగే రైలు నంబరు 07616 తిరుచిరాప్పల్లి-నాందేడ్ స్పెషల్ రైలు ఈ నెల 19 నుంచి డిసెంబరు 31 వరకు ప్రతి బుధవారం నడప నున్నట్లు పేర్కొంది. ఈ రైలు ప్రతి బుధవారం రాత్రి 9 గంటలకు బయలుదేరి గురువారం ఉదయం 10.20కి చీరాల, 10.38కి బాపట్ల, 11.13కి తెనాలి, 12 గంటలకు గుంటూరు, 12.44కి సత్తెనపల్లి, 1.39కి నడికుడి, సాయంత్రం 4.30కి చర్లపల్లి, రాత్రి 11 గంటలకు నాందేడ్ చేరుకుంటుందని తెలిపింది. ఈ రైళ్లకు తిరుపతి, వెల్లూరు, తిరువణ్ణామలైలోనూ నిలుపుదల సదుపాయం కల్పించారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	122, 132, 142
చికెన్ విత్ స్కిన్(కిలో)	230.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	240.00

పంచాయతీ పాలన ప్రక్షాళన!

(5వ పేజీ తరువాయి)

విభాగాలుగా విభజించనున్నారు. వీటి ద్వారా సేవలందించేందుకు సిబ్బందిని నియమిస్తారు. ఇంజనీరింగ్, డిజిటల్ అసిస్టెంట్లు ఇక నుంచి గ్రామ పంచాయతీల్లో ప్లానింగ్ అసిస్టెంట్లుగా సేవలందించనున్నారు. గ్రామల్లో కూడా భవనాలు, లేఅవుట్ నిబంధనలు ఇక నుంచి అమలు చేయనున్నారు. స్పెషల్ గ్రేడ్ కల్పించిన పంచాయతీని రూర్బన్ పంచాయతీ అని పిలుస్తారు. వీటిలో గ్రేడ్ -1 పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతి కల్పించి ప్రత్యేక అధికారులుగా నియమిస్తారు. ఇక నుంచి పంచాయతీ కార్యదర్శులను పంచాయతీ అభివృద్ధి అధికారులు(పీడీవో)గా పిలుస్తారు. రూర్బన్ పంచాయతీలకు డిప్యూటీ ఎంపీడీవో కేడర్ అధికారులను నియమిస్తారు. ప్రభుత్వం 6 గ్రేడ్‌లుగా ఉన్న గ్రామ పంచాయతీలను రూర్బన్ పంచాయతీతో పాటు గ్రేడ్ -1, గ్రేడ్ -2, గ్రేడ్ -3 పంచాయతీలుగా విభజించింది. జూనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ కమ్ బిల్ కలెక్టర్లలో సీనియారిటీని బట్టి వారికి పదోన్నతులు కల్పించి రూర్బన్ పంచాయతీల్లో సీనియర్ అసిస్టెంట్లుగా నియమించనున్నారు.

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు

నేడు సీనియర్లకు జిల్లా స్థాయి కుస్తీ పోటీలు

అచ్చంపేట, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): అచ్చంపేటలోని సాంఘిక సంక్షేమ, గురుకుల పాఠశాల ఆట స్థలంలో సీనియర్ పురుషులు, స్త్రీలకు జిల్లా స్థాయి రెజ్లింగ్ పోటీలు ఈనెల 16వ తేదీ ఆదివారం నిర్వహిస్తున్నట్లు పల్నాడు జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ కార్యదర్శి గుడిపూడి భూషణం శనివారం తెలిపారు. ఎంపికలో పాల్గొనే వారు 2005లో గాని, అంతకంటే ముందు గానీ పుట్టిన వారై ఉండాలన్నారు. 2006, 2007 సంవత్సరంలో జన్మించిన వారు మెడికల్ సర్టిఫికెట్‌తో పాటు తల్లిదండ్రుల అనుమతి పత్రంతో అర్హులవుతారని తెలిపారు. ఈ ఎంపికకు హాజరయ్యే వారు ఒరిజనల్ ఆధార్‌కార్డు, బర్త్ సర్టిఫికెట్‌తో హాజరుకావాలని భూషణం తెలిపారు. వివరాలకు 94419 36823లో సంప్రదించాలని తెలిపారు.

ఆలయానికి డస్ట్‌బిన్ల వితరణ

మాచర్ల, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వడ్డెర బజారులో ఉన్న శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయానికి ఎన్‌టీపీసీ ఆధ్వర్యాన శనివారం రెండు డస్ట్‌బిన్‌లను వితరణగా అందించారు. ఈ సందర్భంగా ఎన్‌టీపీసీ డీజీఎం దివాకర్ మాట్లాడుతూ తాళ్లపల్లి, భైరవునిపాడు గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

కారంపూడి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): పల్నాటి వీరారాధన ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని బాలయోగి గురుకుల పాఠశాల క్రీడా ప్రాంగణంలో శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం జనసేన నియోజకవర్గ సమన్వయకర్త బూసా రామాంజినేయులు ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నేతలు పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధిపై ఇంటింటి సర్వే

క్రోసూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలో నవంబరు 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు కుష్ఠు వ్యాధిపై అవగాహన కల్పిస్తూ ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్లు క్రోసూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మహమ్మద్ షాద్ అన్నారు. శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్ఠు వ్యాధి అవగాహన కరపత్రాలను, బ్యానర్లను సిబ్బందితో కలసి ఆయన ఆవిష్కరించారు. మండల ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శ్యామ్‌సన్ మాట్లాడుతూ చర్మంపై స్పర్శలేని మచ్చలు, నొప్పి లేని బుడిపెలు, కనురెప్పల వెంట్రుకలు రాలిపోవటం మొదలైనవి వ్యాధి లక్షణాలుగా పేర్కొన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శివుడు, సిబ్బంది పాల్గొన్నారు.

నాగులేరు శుభ్రం


నాగులేటిని శుభ్రపరుస్తున్న జేసీబీ

కారంపూడి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): కారంపూడిలో ఈనెల 19వ తేదీ నుంచి ప్రారంభంకానున్న పల్నాటి వీరారాధన ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం నాగులేరును, గంగధార మడుగును జేసీబీతో శుభ్రం చేయించారు. ఈ పనులను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య పర్యవేక్షించారు. మహిళల కోసం స్నాన ఘట్టాలను ఏర్పాటు చేయిస్తున్నామన్నారు.

నిబంధనలు పాటించాలి : సీఐ

మాచర్ల, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించి వాహనాలను నడపాలని పట్టణ సీఐ తురకా వెంకటరమణ అన్నారు. శనివారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్లో ఆటో డ్రైవర్లకు రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్‌పై అవగాహన కల్పించారు.

పాము కాటుతో మహిళ మృతి

పెదకూరపాడు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): పొలంలో పని చేస్తుండగా పాము కాటుకు గురై మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని లింగంగుంట్ల గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన షేక్ కోదాన్‌బీ వారి పొలంలో పత్తి తీసేందుకు శనివారం వెళ్లగా మధ్యాహ్నం సమయంలో పొలంలో పాము కాటు వేయటంతో ఆమె కేకలు వేసిందని, చుట్టుపక్కల వారు వచ్చి ఆమెను సత్తెనపల్లి వైద్యం నిమిత్తం తీసుకెళ్తుండగా మార్గంమధ్యలో మృతి చెందిందని వారు తెలిపారు.

కృష్ణ విగ్రహావిష్కరణ


క్రోసూరులో సినీ నటుడు కృష్ణ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

క్రోసూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): సినీ రంగంలో సాహసానికి మరో పేరుగా హీరో కృష్ణను చెప్పవచ్చునని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. సినీ నటుడు కృష్ణ వర్ధంతి సందర్భంగా ఆయన అభిమాని కాంద్రు సాంబయ్య ఏర్పాటు చేసిన విగ్రహాన్ని శనివారం ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బంది పెడితే తీవ్ర పరిణామాలు

● వీఆర్‌వోలను, సర్వేయర్లను మార్చాలని ఆదేశం ● ప్రజాదర్బార్‌లో అధికారులపై ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆగ్రహం

క్రోసూరు, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కార విషయంలో రైతులను ఇబ్బందిపెడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అధికారులను హెచ్చరించారు. శనివారం క్రోసూరు మండలపరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రోసూరు మండలంలో రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని, వీఆర్వోలను, సర్వేయర్లను తక్షణమే మార్చి వేయాలని ఆయన ఆదేశించారు. రైతులు చిన్న సమస్య వచ్చినా దాని పరిష్కారం కోసం రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతూ పడిగాపులు కాయాల్సి వస్తుందని, అధికారులు రైతులపై నిర్లక్ష్య ధోరణి అవలంబించటం తగదన్నారు. మండలంలో వీఆర్వోలపై, సర్వేయర్లపై ఎక్కువగా ఫిర్యాదులు


ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

వస్తున్నాయని ఆరోపించారు. తరువాత విద్యుత్ అధికారులు, సిబ్బందిపై కూడా అత్యధికంగా తనకు ఫిర్యాదు అందుతున్నాయని ఆయన అన్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను అధికారుల దృష్టికి తీసుకెళ్తూ వాటిని తక్షణమే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ప్రజాదర్బార్ కార్యక్రమంలో రెవెన్యూకు సంబంధించిన 43, పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్-26, ఫైనాన్షియల్-2, విద్యాశాఖ-1, ఆర్ అండ్‌బీ-2, సంక్షేమ పథకాలు-3, గ్రామీణ నీటి పారుదల-2, వ్యవసాయం-1, విద్యుత్‌శాఖ-9, మొత్తం 90 అర్జీలు అందినట్టు ఆయన చెప్పారు. ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు ఎప్పటికప్పుడు దిగువ స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో రవికుమార్, టీడీపీ మండల అధ్యక్షుడు మొఘల్ జాన్, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ డైరెక్టర్ ఏపూరి నాగేశ్వరరావు, సర్పంచ్ చందమామ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మురహరిరావును ఆదర్శంగా తీసుకోవాలి

● ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ


మురహరిరావు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి రూరల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మురహరిరావును ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని విద్యాభివృద్ధికి తమవంతు చేయూత అందించాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. విద్యాదాత, రెంటపాళ్ళ జడ్పీ హైస్కూల్ ఫౌండర్ మొక్కపాటి వెంకట మురహరిరావు విగ్రహావిష్కరణ శనివారం హైస్కూల్లో చేశారు. విగ్రహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కన్నా మాట్లాడుతూ 1961లోనే పాఠశాలకు స్థలాన్ని ఇవ్వటమే కాకుండా దాని నిర్మాణానికి పూనుకున్న మురహరిరావు ఆదర్శనీయుడు అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ కోమటినేని శోభారాణి, శ్రీనివాసరావు, మాజీ చైర్మన్ మక్కపాటి రామచంద్రరరావు, పాకాలపాడు పీఏసీఎస్ చైర్‌పర్సన్ కొనికినేని సత్యనారాయణ, దరువూరి నాగేశ్వరరావు, పాఠశాల హెచ్‌ఎం గోపరాజు బసవరాజు, మురహరిరావు కుమార్తెలు నాగరాజ, ప్రసన్న, సునీత, టీడీపీ నాయకులు మోహన్‌బాబు, రాజశేఖర్ పాల్గొన్నారు.

దేవాలయంలో పూజలు

సత్తెనపల్లి, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవస్థానంలో శనివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. స్వామిని సందర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్కును ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో చౌట శ్రీనివాసరావు, దరువూరి నాగేశ్వరరావు, జవ్వాజి రామ్మోహనరావు, మక్కపాటి రవిచంద్ర, వెంకటేశ్వర్లు, పుట్టి సాంబశివరావు, టీడీపీ నేతలు, ఆర్యవైశ్య నేతలు పాల్గొన్నారు.

టాయిలెట్స్, చేతులు శుభ్రంగా ఉంచుకోవాలి : ఎంపీపీ

అచ్చంపేట, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): పరిసరాల శుభ్రతతో పాటు టాయిలెట్స్, చేతులను కూడా శుభ్రంగా కడుక్కోవాలని మండలపరిషత్ అధ్యక్షురాలు భూక్యా స్వర్ణమ్మ అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ పాఠశాలలకు ఎన్నో నిధులు ప్రభుత్వం అందిస్తుందని, దీని ద్వారా టాయిలెట్లను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర హెల్త్ ఎడ్యు కేటర్ పార్వతి చేతులు కడుక్కొనే విధానాన్ని విద్యార్థులకు చూపించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కోయా శ్రీనివాసరావు, ఎంఈవో ఏకుల ప్రసాదు, డిప్యూటీ ఎంపీడీవో, హెచ్‌ఎం ఇన్నారెడ్డి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.


అచ్చంపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చేతులు కడిగే విధానం తెలియజేస్తున్న అధికారులు

'స్వచ్ఛతాహిసేవ'పై అవగాహన

అమరావతి, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని లేమల్లె గ్రామంలో శనివారం స్వచ్ఛతాహిసేవ కార్యక్రమాలపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి.రమేష్ హైస్కూల్‌కు వెళ్లి విద్యార్థులకు పరిసరాల, వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ కె.ప్రమీల, స్కూల్ విద్యార్థులు, బోధనా సిబ్బంది, పాల్గొన్నారు.


పాపాయపాలెం పాఠశాలలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీడీవో అనిత

పాపాయపాలెం పాఠశాలలో..

బెల్లంకొండ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పాపాయపాలెం ఎంపీ ఎలిమెంటరీ స్కూల్, జడ్పీ పాఠశాలలో శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించినట్టు ఎంపీడీవో అనిత పేర్కొన్నారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. బెల్లంకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. బెల్లంకొండలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వై రమేష్‌బాబు, కుసుమకుమారి, సాంబశివరావు, సత్య ప్రభ, బాలునాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల్లో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర అవగాహన ర్యాలీలు

మాచవరం, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర ర్యాలీలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు వారి వారి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, చేతులు శుభ్రపరుచుకోవాలని అధికారులు తెలియజేశారు. మాచవరంలో ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో విష్ణు చిరంజీవి, ఈవోఆర్‌డీ ప్రసాదు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

పల్లెగుంతలో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర

గురజాలటౌన్: రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని మండలంలోని పల్లెగుంత ఆదర్శ పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, డ్వాక్రా సంఘాలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు ర్యాలీ జరిపారు.

స్వచ్ఛత ప్రతి పౌరుడి బాధ్యత : సీఐ

మాచర్ల రూరల్: స్వచ్ఛత ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని ప్రతి పౌరుని బాధ్యతని పట్టణ సీఐ తురకా వెంకటరమణ అన్నారు. శనివారం పట్టణ పోలీస్‌స్టేషన్లో సీఐ వెంకటరమణ ఆధ్వర్యాన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

స్నానాలఘాట్‌లో శుభ్రత

కారంపూడి: మండలపరిధిలో శనివారం అధికారులు చీపురు పట్టి వీధులను శుభ్రపరిచి, ప్రతిజ్ఞ చేసి ర్యాలీ చేశారు. స్థానిక పల్నాటి వీరుల దేవాలయం సరిహద్దుల్లోని నాగులేరులో గల స్నానాలఘాట్‌ను ఎంపీడీవో గంటా శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యాన చీపుళ్లతో ఊడ్చి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ సుబ్బారావు, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ మల్లయ్య, మలేరియా సూపర్‌వైజర్ లాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.


స్నానాల ఘాట్‌ను శుభ్రపరుస్తున్న అధికారులు

పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపొందుతుంది

దుర్గి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా దుర్గి గ్రంథాలయంలో శనివారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. రిటైర్డ్ మాస్టర్ లక్ష్మీనారాయణ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రంథాలయాలు జ్ఞానానికి మూల స్తంభాలు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి వేణుగోపి, గ్రంథాలయ అభివృద్ధి కమిటి అధ్యక్షుడు శ్రీనివాసరావు, యేచూరి రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

● మాచర్ల: పుస్తక పఠనంతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని మాచర్ల శాఖా గ్రంథాలయ ఇన్‌చార్జి అధికారి మాచర్ల మెర్సీ అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని గ్రంథాలయంలో శనివారం పుస్తక పఠనం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీ బాలికల హైస్కూల్ పీఈటీ నాగవేణి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

● నకరికల్లు: పుస్తకాలను చదవటం ద్వారా విజ్ఞానాన్ని పొందవచ్చునని నకరికల్లు గ్రంథాలయ అధికారి పాశం నారాయణరెడ్డి తెలిపారు. శనివారం నకరికల్లులోని శాఖా గ్రంథాలయంలో వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో నకరికల్లు జడ్పీ హైస్కూల్ ఫీజికల్ డైరెక్టర్ ఝాన్సీరాణి, విద్యార్థులు పాల్గొన్నారు.


దుర్గిలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న పుస్తక ప్రదర్శన

కార్తీక మాసంలో సామూహిక నోములు


సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న దంపతులు

దాచేపల్లి, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం శనివారం ఏకాదశి రావటంతో ఆలయాల్లో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. దాచేపల్లిలో శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామూహిక సత్యనారాయణ వ్రతాలకు పదుల సంఖ్యలో దంపతులు హాజరయ్యారు. ఆలయ ప్రధాన అర్చకులు పల్లి కిషోర్ శర్మ, పల్లి ప్రసాదు శర్మ ఆధ్వర్యంలో నోములు, అమ్మవారికి కుంకుమార్చన, లలిత పారాయణం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. దాచేపల్లిలోని శ్రీలక్ష్మీ రంగనాయక స్వామి వారి దేవాలయంలో అయ్యప్ప స్వాముల మాలధారణలతో ఏర్పాటు చేసిన సద్ది(అన్నదానం) కార్యక్రమం నేటికి 26వ రోజుకు చేరుకుంది. దాతల సహకారంతో నిర్వహిస్తున్న సద్ది కార్యక్రమం వెయ్యి మందికి పైగా స్వాములు హాజరవుతున్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ


అయ్యప్ప పడిపూజ నిర్వహిస్తున్న అర్చకులు

అమరావతి, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని ధరణికోట గ్రామంలోని విఘ్నేశ్వరుని ఆలయం వద్ద అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో 16వ అయ్యప్ప పడిపూజ కార్యక్రమం శనివారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో జరిగింది. ప్రత్యేకంగా అలంకరించిన మండపంపై పూజా కార్యక్రమాన్ని గురుస్వామి ఘంటసాల చంద్రమౌళి నిర్వహించారు. అయ్యప్ప విగ్రహానికి అభిషేకాలను నిర్వహించారు. పూజలో అయ్యప్పలతో పాటు భవానీ, శివమాల ధరించిన స్వాములు కూడా పాల్గొన్నారు.

నేటి నుంచి అయ్యప్పలకు అన్నదానం

రెంటచింతల, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): రెంటచింతల శివాలయం సమీపంలోని కల్యాణమండపంలో నేటి నుంచి అయ్యప్పలకు వరుసగా 20 సంవత్సరం అన్నదానం చేయనున్నట్లు అయ్యప్ప అన్నదాన కమిటి నిర్వాహకులు తెలిపారు.

స్వచ్ఛ గ్రామాల సాధనలో భాగస్వాములు కావాలి


● ఎంపీడీవో రత్నం

ముప్పాళ్ళ నవంబరు 15(ఆంధ్రజ్యోతి): స్వచ్ఛగ్రామాల సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎంపీడీవో రత్నం అన్నారు. అసిస్ట్, ఐటీసీ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, వీవోఏ, సీఆర్‌పీలకు, ఎస్‌హెచ్‌జీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మణిరాజు, ఏవో శ్రీనివాసరావు, కె.హీరాలాల్, అసిస్ట్ సీవో అనీల్‌కుమార్, ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో ఎంపీడీవో తనిఖీ

గురజాలటౌన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మండలంలోని పల్లెగుంత గ్రామంలో గల ఆదర్శ పాఠశాలను శనివారం ఎంపీడీవో గౌసియాబేగం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈనెల 12వ తేదీన పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో హాస్టల్ వార్డెన్‌లతో ఎమ్మెల్యే యరపతినేని నిర్వహించిన సమావేశంలో వార్డెన్లు పలు సమస్యలను విన్నవించడంతో అధికారులు తనిఖీలు చేపట్టారు. విద్యార్థులతో కలిసి ఎంపీడీవో గౌసియాబేగం భోజనం చేశారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

విజయపురిసౌత్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాలలో శనివారం 1983-1984 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. బిగ్ హెల్ప్ వ్యవస్థాపకుడు షేక్ చాంద్ బాషా, ప్రభాకర్, దయాకర్, వసంత, పద్మ తదితర పూర్వ విద్యార్థులు సమావేశమయ్యారు. ప్రతి తరగతిలో మొదటి పది మంది ప్రతిభ గల విద్యార్థులకు గోల్డెన్ స్టార్ అవార్డులను చాంద్‌బాషా అందించారు.

బాలల హక్కుల పరిరక్షణ సామాజిక బాధ్యత

విజయపురిసౌత్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): బాలల హక్కుల పరిరక్షణ సామాజిక బాధ్యత అని జిల్లా మహిళా సంక్షేమ శాఖ, శిశు సంరక్షణ శాఖ అధికారి ఎన్ శైలజ అన్నారు. శనివారం మాచర్ల మండలం కొప్పునూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన బాలల దినోత్సవం వారోత్సవాల్లో ఆమె పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నాగమణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అన్నపూర్ణ, నాగేంద్రమ్మ, రామకృష్ణారెడ్డి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు సత్వరమే వైద్యం అందించాలి

● ఎమ్మెల్యే యరపతినేని


పిడుగురాళ్ల పట్టణ ఆరోగ్య కేంద్రంలో రోగులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే రోగులకు సత్వరమే వైద్యసేవలు అందించాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు వైద్యులకు సూచించారు. శనివారం లెనిన్‌నగర్‌లోని పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో ఉన్న రోగులను పరామర్శించి వైద్యసేవల గురించి తెలుసుకున్నారు. ఆస్పత్రికి వచ్చే ప్రతి రోగి భాగోగులను చూసే బాధ్యత వైద్యులపై ఉందని, ఈ ప్రాంతంలో రోజువారి కూలీలు, సున్నం బట్టీల కార్మికులు అధికంగా ఉంటారని, వారికి వైద్యసేవలు అందించడంలో నిర్లక్ష్యం చేయొద్దని ఎమ్మెల్యే యరపతినేని తెలిపారు. కార్యక్రమంలో పిల్లి చెన్నారావు, వడ్డవల్లి సర్వేశ్వరరావు, వున్నం ఆంజనేయులు, పాండురంగ శ్రీను, బత్తుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతతోనే ఆలయాల అభివృద్ధి

ఆర్యవైశ్యుల ఐక్యతతోనే అమ్మవారి దేవాలయాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే యరపతినేని తెలిపారు. స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో నూతన లిఫ్ట్ నిర్మాణ పనులకు యరపతినేని శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేవీ సుబ్బారావు, కనిగిరి శ్రీను, పాండురంగ శ్రీను, వనజా సాంబశివరావు, యేలూరి చంద్రశేఖర్, నాగేశ్వరరావు, కుటుంబరావు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సీఎం లక్ష్యం

● శిల్పారామం చైర్‌పర్సన్ చేరెడ్డి మంజులారెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న శిల్పారామం చైర్‌పర్సన్ చేరెడ్డి మంజులారెడ్డి

రెంటచింతల, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టి గల నేతని, ఆయన వల్లనే రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వస్తున్నాయని శిల్పారామం చైర్‌పర్సన్ చేరెడ్డి మంజులారెడ్డి అన్నారు. శనివారం రెంటచింతలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రానున్న ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగ ఉపాధి కల్పనే లక్ష్యంగా ముందడుగు పడిందని అందుకు విశాఖలో నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సే నిదర్శనమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 50 ఎంఎస్‌ఎంఈ పార్కులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు జరిగాయన్నారు. 38 మెగా పరిశ్రమలను సీఎం ప్రారంభించడం గర్వకారణమన్నారు. పరిశ్రమల ఏర్పాటుతో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలనేది కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ సమావేశంలో జి.సుమంత్‌రెడ్డి, టౌన్ అధ్యక్షుడు రాజారెడ్డి, బి.రామకృష్ణ, శౌరెడ్డి, రాయపరెడ్డి, తోటకూరి దుర్గ, మండలపు హనిమిరెడ్డి, సొసైటీ చైర్మన్లు జోజిరెడ్డి, అల్లం నాగలక్ష్మి, టీడీపీ ప్రధాన కార్యదర్శి పోట్ల సతీష్, టీడీపీ మండల అధ్యక్షురాలు లక్ష్మీ తదితరులున్నారు.

కపోతేశ్వర స్వామిని దర్శించుకోవడం అదృష్టం

● నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు


కపోతేశ్వర స్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

నకరికల్లు నవంబరు 15(ఆంధ్రజ్యోతి): కపోతేశ్వర స్వామిని దర్శించుకోవడం ఎంతో అదృష్టమని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. శనివారం రాత్రి ఆయన మండలంలోని చేజర్లలో ఉన్న గంగా భ్రమరాంబ పార్వతి సమేత కపోతేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అరవిందబాబుకు ఆలయ ప్రధాన అర్చక స్వామి వెంకటరామయ్య శర్మ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత తొలిసారిగా కపోతేశ్వర స్వామిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని అరవిందబాబు అన్నారు. ఆలయ ఉద్యోగి చుండు గోవర్ధనరావుతో పాటు స్థానిక నాయకులు నాదెండ్ల సత్యనారాయణ, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా నూతన గృహ ప్రవేశాలు


దుర్గిలో గృహ నిర్మాణాలను ప్రారంభిస్తున్న ఎంపీడీవో

దుర్గి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తేరాల గ్రామ చెంచుకాలనీలో జన్‌మన్ పథకం కింద నూతనంగా నిర్మించిన గృహ నిర్మాణాలను శనివారం ఎంపీడీవో సుగుణ ప్రారంభించారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ గిరిజనుల ఇంటి కలను నెరవేర్చడమే ధ్యేయంగా పెట్టుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ఎస్తేరు రాణి, వర్క్ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఎలీషా, గురవమ్మ, గెల్లెపోగు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

● వెల్దుర్తి : మండలంలోని వజ్రాలపాడు పంచాయతీలో గల సేవా నాయక్‌తండాలో అధికారులు గృహ ప్రవేశాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈఈ బాలాజీనాయక్, ఏఈ దుర్గా ప్రసాద్, కొండలు పాల్గొన్నారు.

చింతలతండాలో విద్యుత్ శాఖాధికారుల గ్రామసభ

విజయపురిసౌత్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మాచర్ల మండలం చింతల తండాలో శనివారం భగవాన్ బీర్సాముండా జయంతి సందర్భంగా విద్యుత్ శాఖాధికారులు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ చింతలతండా గ్రామంలో రూ.32 లక్షలతో 107 స్తంభాలు, 2 సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామన్నారు. 144 మందికి సర్వీసు లైను, బోర్డు, మీటర్లను ఉచితంగా అందించామన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఈ రామయ్య, ఏఈ వెంకటేశ్వర్లు నాయక్, ఎల్‌ఐ రామేశ్వరనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆవాస్ 2.0 సర్వే పరిశీలన

మాచర్ల రూరల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తాళ్లపల్లిలో శనివారం నిర్వహించిన ఆవాస్ 2.0 సర్వేను డీఈఈ బాలాజీనాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత స్థలం ఉండి గృహం లేని లబ్ధిదారుల వివరాలను నమోదు చేసుకున్న వారికి మాత్రమే ప్రభుత్వం గృహం మంజూరు చేస్తుందన్నారు. ఈనెల 30వ తేదీతో సర్వే ముగిస్తుందన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశం సద్వినియోగించుకోవాలన్నారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట



ప్రత్యేక అలంకరణలో వల్లభేశ్వరస్వామి

ఆలయాల్లో ఏకాదశి పూజలు

రొంపిచర్ల, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని విప్పర్ల, రొంపిచర్ల, గోగులపాడు, వడ్లమూడివారిపాలెం, మాచవరం, నలగార్లపాడు గ్రామాల్లో శివాలయాలు, వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో కార్తీకమాసం ఏకాదశి సందర్భంగా శనివారం ప్రత్యేకపూజలు జరిగాయి. భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

కల్యాణ వేంకటేశ్వరస్వామి విశేష పూజలు

నరసరావుపేట అర్బన్: నరసరావుపేట పట్టణంలోని మునిసిపల్ కార్యాలయ ప్రాంగణంలో వేంచేసి ఉన్న కళ్యాణ వేంకటేశ్వరస్వామి, కామేశ్వర స్వాములకు ఏకాదశి సందర్భంగా శనివారం విశేషపూజలు జరిగాయి. అభిషేకాలను అర్చకులు చతుర్వేదుల బ్రమర్‌కుమార్ శర్మ నిర్వహించారు. భక్తులు స్వామివార్లను దర్శించుకున్నారు.

సంక్షిప్తంగా...

నరసరావుపేట టౌన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేటలోని పులుపులవారివీధిలో ఉన్న శ్రీవీరాంజనేయ సహిత శ్రీయోగానంద లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ రాతి నిర్మాణానికి దాతలు శనివారం విరాళాలు అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన గుడికల్ చరితశ్రీ రూ.1,01,116, చిత్తూరు జిల్లా పుంగనూరుకు చెందిన జీఆర్ దత్తాత్రేయ రూ.11,116 దేవస్థాన కమిటీకి అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు వనమా సాంబశివరావు, వనమా కృష్ణ, సబ్బినేని వెంకటరమణారావు, కోవూరు శివశ్రీనుబాబు, బత్తుల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

● రాష్ట్ర ప్రభుత్వం ఇమాం, మౌజన్‌ల జీతాలకు రూ.90కోట్లు విడుదల చేయడం పట్ల రాష్ట్ర తెలుగు యువత అధికారప్రతినిధి షేక్ రఫీ హర్షం వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని 7, 8వ వార్డుల ఇమాంలు, మౌజన్‌ల సమావేశంలో షేక్ రఫీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ టీడీపీ కార్యదర్శి బుడే, కరిముల్లా, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు బడేబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు సైదావలి, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

● నరసరావుపేట లీగల్: పల్నాడు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్‌స్టేషన్లలో శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీసు అధికారులు సిబ్బందితో కలిసి శ్రమదానం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారని ఎస్పీ కృష్ణారావు సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వెల్ఫేర్ గోపీనాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

● నరసరావుపేట రూరల్: స్థానిక తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో ఆరు రోజులపాటు నిర్వహించిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం శనివారం విజయవంతంగా ముగిసిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీ నారాయణ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ, ఈసీఈ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

● చిలకలూరిపేట: పట్టణ శివారులో ఉన్న గిరిజన గురుకుల పాఠశాలకు చిలకలూరిపేట మండలంలోని కమ్మవారిపాలెం వద్ద సుమారు రెండున్నర ఎకరాల స్థలం కేటాయించి, నిర్మాణం కోసం రూ.4.36కోట్లు కేటాయించినా నిర్మాణపనులు ప్రారంభం కాలేదని గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకుడు బీ శ్రీనునాయక్ శనివారం నరసరావుపేటలో కలెక్టర్ కృతికా శుక్లా కలిసి తెలిపారు. ప్రస్తుతం ఉన్న గిరిజన గురుకుల పాఠశాల మరుగుదొడ్లకు మరమ్మతులు చేయాలన్నారు. గిరిజన సంఘాల నాయకులు వి.కోటానాయక్, కె.పాండు నాయక్, అంజి నాయక్ పాల్గొన్నారు.

● సినీ నటుడు కృష్ణ వర్ధంతి కార్యక్రమాన్ని ఆయన అభిమానులు స్థానిక కళామందిర్ సెంటర్‌లో శనివారం నిర్వహించారు. కృష్ణ మహేష్ యువత హెల్పింగ్ పీపుల్స్ సొసైటీ, ఇ.శ్రీనివాసరెడ్డి ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో వృద్ధులకు, రిక్షా కార్మికులకు, యాచకులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. సొసైటీ నాయకులు గర్రె బాబురావు, షేక్ నాసర్ వలి, షేక్ అబ్దుల్లా, స్టార్ సుభాని, జొన్నలగడ్డ చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

● చిలకలూరిపేట: స్థానిక పురుషోత్తమపట్నంలోని శ్రీ షిర్డిసాయి మందిర దత్త స్థూపం పక్కన స్థలంలో 29 అడుగుల ఏకశిల శ్రీపాదుల సాయినాథుల విగ్రహ శంకుస్థాపన శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో కన్వీనర్ పెంటేల బాలాజి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయి మందిర అభివృద్ధి కమిటీ మెంబర్లు, బత్తినేని శ్రీనివాసరావు, సంగిశెట్టి బ్రహ్మం, భైరా సంజీవరాయుడు పాల్గొన్నారు.

● వినుకొండ: వినుకొండ పట్టణంలోని పాతశివాలయం నుంచి శివభక్తులు, శివస్వాముల బృందం శనివారం శ్రీశైలం దేవస్థానం వరకు మహా పాదయాత్రగా బయలుదేరింది. కార్తికమాసం సందర్భంగా ఈ మహా పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రలో పెమ్మసాని సోమశేఖర్, కాకర్ల నరసింహారావు, యార్లగడ్డ సాయి, నాయుడు, రాంమోహన్‌రావు, బ్రహ్మం, శంకర్, శివ, సత్తిబాబు, అయ్యప్పస్వాములు, శివ భక్తులు ఉన్నారు.

● శావల్యాపురం: శావల్యాపురం మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 18న ఎంపీపీ సుహాసిని అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సీతారామయ్య శనివారం తెలిపారు. మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమావేశానికిహాజరుకావాలన్నారు.

● బొల్లాపల్లి: మండలంలోని రేమిడిచర్ల గ్రామంలోని శ్రీ గంగా గౌరీ శంకర దేవాలయానికి వినుకొండకు చెందిన నల్లూరి కుసుమ కుమారి కుమారుడు, కోడలు నల్లూరి మోహన్ సతీష్, వీరి భార్య లక్ష్మీ చైతన్య శనివారం రూ 25వేలు విలువైన వెండి విజామరన్‌ను స్వామి వారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది, గ్రామస్తులు నల్లూరి మోహన్ సతీష్, లక్ష్మీ చైతన్య దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కలవాల నాగేశ్వరరావు, జానకి రామ్, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

● మండలంలోని సరికొండపాలెంతండాకు చెందిన విద్యార్థులకు ఆలిండియా బంజారా సేవాసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాత్రావత్ రాంబాబు నాయక్ ఆర్థిక సాయాన్ని అందజేస్తున్నట్లు ప్రకటించారు. ఆలిండియా బంజారా సేవాసంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ జత్రావత్ రాంబాబు నాయక్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆరు నెలల పాటు ముగ్గురు విద్యార్థులకు రూ 5వేలు చొప్పున అందిస్తామన్నారు. పేద విద్యార్థులకు సాయం అందించిన రాంబాబు నాయక్‌కు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

● నూజెండ్ల: నూజెండ్ల సొసైటీ కార్యాలయంలో శనివారం సహకార వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్‌పర్సన్ బచ్చు అంజిరెడ్డి సహకార పతాకాన్ని ఎగరేసి సహకార సంఘాల ప్రాముఖ్యతను తెలియజేశారు. కార్యక్రమంలో సీఈవో గంగినేని శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ గంగినేని బ్రహ్మయ్య, సర్పంచ్ వీర్ల వెంకటస్వామి, మరిడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే సుపరిపాలన

● ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



చైతన్య పాఠశాలలో మొక్కలు నాటుతున్న ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ

వినుకొండటౌన్, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారుల సమష్టిగా పనిచేస్తేనే సుపరిపాలన సాధ్యమని ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులతో శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి మండలస్థాయి అధికారులు, గ్రామస్థాయిలో ఉద్యోగులు, సిబ్బంది సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలందించాలని సూచించారు. సీఎం చంద్రబాబు రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారని, ఆయన ఆశయానికి అనుగుణంగా అందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. సంక్షేమ పథకాలు ఇంటింటికి తీసుకువెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజాసమస్యల పరిష్కారంలో అధికారులు జాప్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. వినుకొండలో గతంలో ఆగిపోయిన పనులను రూ.10కోట్లతో ప్రారంభిస్తామని, మరో రూ.18 కోట్లతో డ్రెయినేజీ కాలువలను నిర్మిస్తామన్నారు. గత హామీ మేరకు రూ.210కోట్ల నిధులతో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కుళాయిలను ఏర్పాటుచేసి నీరందిస్తామన్నారు. సమావేశంలో డీఎల్‌డీవో వెంకటరెడ్డి, నియోజకవర్గ ప్రత్యేకాధికారి, డ్వామా పీడీ లింగమూర్తి, కమిషనర్ సుభాష్‌చంద్రబోస్, కౌన్సిలర్ షకీలాబేగం, తహసీల్దార్ సురేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత అలవాటుగా మారాలి

వినుకొండ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ప్రతి కుటుంబంలో పర్యావరణ స్పృహ, పరిశుభ్రత అలవాటుగా మారాలని ఎమ్మెల్యే, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. వినుకొండ కారంపూడి రోడ్డులోని శ్రీచైతన్య పాఠశాలలో శనివారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర, మన పరిశుభ్రత-మన ఆరోగ్యం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జీవీ విద్యార్థులు, సిబ్బందితో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇస్మాయిల్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి సతీమణి, కౌన్సిలర్ షకీలా బేగం, పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

హత్యా రాజకీయాల్లో వైసీపీది అందెవేసిన చేయి

● ప్రత్తిపాటి

చిలకలూరిపేట, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): హత్యా రాజకీయాల చరిత్ర ఎప్పటికప్పుడు కొత్తగా తిరగరాయడంలో వైసీపీది అందెవేసిన చేయి అని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శనివారం క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, పరకామణి సొమ్ము కాజేసిన దొంగలే టీటీడీ మాజీ ఉద్యోగి సతీష్ హత్యకు కారకులన్నారు. పరిటాల రవీంద్ర, వైఎస్ వివేకా హత్యఘటనలు, సాక్షుల మరణాలే వారి దురాగతాలకు నిదర్శనాలని వివరించారు. విశాఖ భాగస్వామ్య సదస్సు విజయవంతం, పెట్టుబడుల రాక, ఒప్పందాలు, ఉద్యోగాల కల్పనపై ప్రజలలో చర్చ జరగకూడదన్న కోణం కూడా సతీష్ హత్యకు కారణం అని అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా రప్పిస్తున్న చంద్రబాబు నాయకత్వ పటిమను చూసి వైసీపీ నేతలు ఓర్వలేకపోతున్నారని, ఆ క్రమంలోనే అలజడులు, అశాంతి సృష్టించే కుట్రలకు పాల్పడుతున్నారన్నారు. సతీష్‌ను చంపినవారికి చట్టప్రకారం శిక్ష ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నియోజకవర్గంలోని నాదెండ్ల, యడ్లపాడు మండలాలకు చెందిన 24 మందికి రూ.12.70లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆయన క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా మండలాల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటాలి



సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ప్రత్తిపాటి

ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శనివారం పిలుపు ఇచ్చారు. స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్రలో భాగంగా స్థానిక గాంధిపేటలోని చైతన్య లిటిల్స్ స్కూల్‌లో విద్యార్థులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులతో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ షేక్ రఫాని, కమిషనర్ పి.శ్రీహరిబాబు, అర్బన్ సీఐ పి.రమేష్, స్కూలు డైరెక్టర్ ఈదర గిరి, ప్రిన్సిపాల్ దాసరి లక్ష్మి, కౌన్సిలర్ కూనల ప్రమీల, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరీముల్లా, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో నిరంతరం స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు

● ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ, మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంత్‌రావు, విద్యార్థులు

నరసరావుపేట టౌన్, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిరంతరంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి మూడో శనివారం నిర్వహించే పర్సనల్ అండ్ కమ్యూనిటీ హైజీన్ అవగాహన ర్యాలీ స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి పల్నాడు రోడ్డులోని అన్నక్యాంటీన్ వరకు నిర్వహించారు. ర్యాలీలో విద్యార్థులు స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి గ్రామాన్ని, పట్టణాన్ని స్వచ్ఛంగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. నరసరావుపేటలో ప్రభుత్వం స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంత్‌రావు, స్థానిక నాయకులు, మహిళ సంఘాలు, స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

బిర్సాముండా జీవితం యువతకు స్ఫూర్తి

● కలెక్టర్ కృతికాశుక్లా



మాట్లాడుతున్న కలెక్టర్ కృతికాశుక్లా, వేదికపై ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

నరసరావుపేట కల్చరల్, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): గిరిజనుల భూహక్కులు, ఆత్మగౌరవం కోసం జీవితాన్ని పోరాటంగా మార్చుకున్న పోరాటయోధుడు బిర్సాముండ జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని కలెకర్ కృతికాశుక్లా అన్నారు. శనివారం బిర్సాముండా 150 జయంతి సందర్భంగా నిర్వహించిన జన్ జాతీయ గౌరవ దినోత్సవానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బ్రిటిష్ పాలకులు ప్రవేశపెట్టిన అరణ్య చట్టాలకు వ్యతిరేకంగా బిర్సాముండా ఉల్గులాన్ అనే మహత్తర గిరిజన పోరాటానికి నాయకత్వం వహించినట్లు చెప్పారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ, బిర్సాముండ గొప్ప సమరయోధుడు, సామాజిక సంస్కర్త, గిరిజన ఆధ్యాత్మిక నాయకుడని ప్రశంసించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బిర్సాముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గిరిజన సంక్షేమ, సాధికార అధికారి డి.అమరసుబ్బయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్డీవో మధులత, పంచాయత్‌రాజ్ అధికారి నాగేశ్వరరావు నాయక్, ఎస్టీ నాయకులు కోటనాయక్, పాండు నాయక్, శ్రీనునాయక్ పాల్గొన్నారు.


యువతలో క్రమశిక్షణే ఎన్‌సీసీ లక్ష్యం

నరసరావుపేట రూరల్: యువతలో క్రమశిక్షణ, ధైర్యం, నాయకత్వం, సేవాభావాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఎన్‌సీసీ క్యాడెట్లకు శిక్షణ ఇస్తారని కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. ఏపీ, తెలంగాణ డైరెక్టరేట్ తరఫున ఆలిండియా సైనిక్ క్యాంపు-25లో పాల్గొన్న పల్నాడు జిల్లాకు చెందిన ఇద్దరు ఎన్‌సీసీ క్యాడెట్లు మణికుమార్, పి.లిఖిత నందినిని శనివారం కలెక్టర్ సత్కరించారు. ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ మేడికొండ రాజేష్‌బాబును, 23వ ఆంధ్రప్రదేశ్ బెటాలియన్‌ను కలెక్టర్ అభినందించారు.


ఘనంగా భగవాన్ బీర్సా ముండా జయంతి

వినుకొండటౌన్: బీజేపీ కార్యాలయంలో భగవాన్ బీర్సా ముండా జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీజేపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు ఏలూరు శశికుమార్ హాజరై బీర్సా ముండా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బీహార్ ఎన్నికలలో బీజేపీ ఘన విజయాన్ని పురస్కరించుకొని పట్టణ వీధుల్లో ర్యాలీ నిర్వహించి శివయ్య స్తూపం సెంటర్లో బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా సుబ్బారావు, గుడవర్తి సుజాత, శివాజీ, వెంకయ్య, బండి వెంకటేశ్వర్లు ఎండ్లూరు వీరయ్య, కారంశెట్టి రత్నాకర్, న్యాయవాది అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో మానసిక వికాసం



ప్రదర్శనలో గ్రంథాలయ అధికారి యడ్లపాటి రాధ, విద్యార్థులు



యడ్లపాడు: పుస్తక ప్రదర్శనలో యూబీఐ మేనేజర్ విజయగవాస్కర్, అసిస్టెంట్ మేనేజర్ పెరుమాళ్లు

నరసరావుపేట టౌన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం పుస్తక ప్రదర్శన ఏర్పాటుచేశారు. పుస్తక పఠనం ప్రాముఖ్యత గురించి గ్రంథాలయ అధికారి యడ్లపాటి రాధ విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు.

● రొంపిచర్ల: మండలంలోని రొంపిచర్ల, సంతగుడిపాడు శాఖా గ్రంథాలయాల్లో గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా పుస్తక ప్రదర్శన, వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ప్రధానోపాధ్యాయులు, గ్రంథాలయ అధికారులు కేసరి రమణారెడ్డి, నాగుల్‌మీరావలి పాల్గొన్నారు.

● నరసరావుపేట టౌన్: స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంఎస్ సుధీర్ మాట్లాడుతూ వారోత్సవాలలో భాగంగా క్విజ్, వక్తృత్వం, వ్యాసరచన, జనరల్ నాలెడ్జ్ పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాససాయి, గ్రంథాలయ అధికారి పి.రామాంజనేయరెడ్డి, ఎం.అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

● యడ్లపాడు: పుస్తక పఠనంతో మానసిక వికాసంతోపాటు విజ్ఞానం పెంపొందుతుందని యూబీఐ యడ్లపాడుశాఖ మేనేజర్ విజయగవాస్కర్ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా యడ్లపాడు గ్రంథాలయంలో శనివారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన విజయగవాస్కర్ ప్రదర్శనను ప్రారంభించి మాట్లాడుతూ, గ్రంథాలయాలను విద్యార్థులు, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి.పెరుమాళ్ళు, లైబ్రేరియన్ అంజమ్మ పాల్గొన్నారు.

● నాదెండ్ల: నాదెండ్ల శాఖ గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శనను ఏర్పాటుచేశారు. విద్యార్థులకు పుస్తకపఠన ప్రాముఖ్యతను గ్రంథాలయ అధికారి జీ సుబ్బారావు, హెచ్‌ఎం జ్యోతి వివరించారు.

● శావల్యాపురం: విద్యార్థులు గ్రంథాలయాలకు వెళ్ళి మంచి పుస్తకాలు చదివినపుడే వారిలో విజ్ఞానం పెరుగుతుందని ఎంఈవో మద్దిగుంట్ల సాంబశివరావు అన్నారు. శావల్యాపురం సెంటర్లోని శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి రావూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు.

● ఈపూరు: ముప్పాళ్ళ, ఈపూరు శాఖా గ్రంథాలయాలలో పుస్తకప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారులు నాగలక్ష్మి, శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అప్పారావు పాల్గొన్నారు.

● బొల్లాపల్లి: బొల్లాపల్లిలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. వీక్షించేందుకు పలు పాఠశాలల విద్యార్థులు తరలివచ్చారు. అనంతరం గ్రామంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

ఆర్టీసీ బస్సు ఢీ కొని వ్యక్తి మృతి



వెంకట నాయుడు (ఫైల్)

వినుకొండటౌన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ముందు వెళ్తున్న లారీని తప్పించబోయి ద్విచక్రవాహనం ఆర్టీసీ బస్సును ఢీకొనడంతో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని కొత్తపాలెంలోని చప్టావాగు సమీపంలో శనివారం జరిగింది. మృతుని కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలం హస్సన్‌పురం గ్రామానికి చెందిన యమ్మని వెంకటనాయుడు (30) అనారోగ్య కారణాలతో మందులు తెచ్చుకునేందుకు బైక్‌పై బయలుదేరాడు. ఈ క్రమంలో కొత్తపాలెం సమీపంలోని వాగు వద్ద లారీని క్రాస్ చేయబోయి వినుకొండ నుంచి మార్కాపురం వెళ్తున్న పల్లెవెలుగు ఆర్టీసీ బస్సును ఢీకొట్టాడు. ప్రమాదంలో గాయపడిన వెంకటనాయుడును హైవే సిబ్బంది తమ అంబులెన్స్‌లో వినుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు.

ఆరు నెలల్లో.. ఆ కుటుంబంలో ముగ్గురు మృతి

వెంకటనాయుడు కుటుంబంలో ఆరు నెలల్లో మూడు మరణాలు సంభవించాయి. ఆరు నెలల క్రితం వెంకటనాయుడు సోదరుడు వెంకటసుబ్బయ్య పంట పొలంలో మిరప కట్టెను కాల్చేందుకు వెళ్లి మూర్ఛతో మంటల్లో పడి మృతిచెందాడు. రెండు నెలల క్రితం వెంకటనాయుడు తల్లి సుబ్బమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. ఆ బాధ నుంచి తేరుకోక ముందే ఇప్పుడు వెంకటనాయుడు రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. దాంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది.

వ్యక్తిగత పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

శావల్యాపురం, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ప్రజలంతా వ్యక్తిగత పరిశుభ్రతను పాటించినపుడే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందగలుగుతారని మండల ప్రత్యేకాధికారి మూలె వెంకటరెడ్డి అన్నారు. గ్లోబల్ హ్యాండ్‌వాష్ డే సందర్భంగా శావల్యాపురం జడ్పీ పాఠశాల విద్యార్థులకు చేతులు శుభ్రపరచుకునే విధానంపై శనివారం అవగాహన కల్పించారు. ఎంపీడీవో సీతారామయ్య మాట్లాడుతూ, ప్రజలంతా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇళ్లలో మొక్కలు నాటాలన్నారు. పంచాయతీకార్యదర్శి యాకోబు, రిసోర్స్ కోఆర్డినేటర్ కోటేశ్వరరావు, ప్రత్తిపాటి కోటిలింగం పాల్గొన్నారు.

పాఠశాలల పరిశీలన

నూజెండ్ల, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక మోడల్ పాఠశాల, జడ్పీ హైస్కూల్‌ను ఎంపీడీవో పి.ఉమాదేవి శనివారం పరిశీలించి సూచనలు చేశారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, టాయిలెట్స్ నిర్వాహణలో అశ్రద్ధ చూప కూడదని సూచనలు చేశారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈవోలు సత్యనారాయణ, రవిచంద్ర, సర్పంచ్ వీర్ల వెంకటస్వామి ఉన్నారు.

మహిళల ఉపాధికి భరోసా

● పల్నాడు జిల్లాలో 500 యూనిట్లు లక్ష్యం
● ప్రతి యూనిట్‌కు 35 శాతం ప్రభుత్వ రాయితీ



రావిపాడులో ఎంబ్రాయిడరీ యూనిట్‌ను ప్రారంభిస్తున్న డీఆర్‌డీఏ పీడీ ఝాన్సీరాణి

నరసరావుపేట రూరల్, నవంబరు 15(ఆంధ్రజ్యోతి):మహిళల స్వయం ఉపాధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయి. డీఆర్‌డీఏ ద్వారా గ్రామాల్లో మహిళల స్వయం ఉపాధికి బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరుచేయించి ఉపాధికి మార్గాలు చూపిస్తున్నాయి. పల్నాడు జిల్లాలో స్వయంసహాయక సంఘాల్లోని మహిళలకు 35శాతం రాయితీతో యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ప్రాజెక్ట్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల్లోని మహిలకు ఎంబ్రాయిడరీ మిషన్లు, టెంట్‌హౌస్‌లు, కంప్యూటర్ సేవల ఏర్పాటు, డైరి ఫామ్, మ్యానుఫాక్చరింగ్, కొరమేను చేపలు పెంపకం, గొర్రె, మేకలు పెంపకం, తదితర యూనిట్‌ల ఏర్పాటుకు 35శాతం రాయితీతో బ్యాంకుల ద్వారా రుణాలు అందజేస్తోంది. పల్నాడు జిల్లాలో ఈ ఏడాది 500 యూనిట్ల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు డీఆర్‌డీఏ పీడీ ఝాన్సీరాణి తెలిపారు. శనివారం రావిపాడు, ములకలూరు గ్రామాల్లో రూ.4లక్షలు విలువగల ఎంబ్రాయిడరీ మిషన్ల యూనిట్లను ఝాన్సీరాణి ప్రారంభించారు. అర్హులైన స్వయం సహాయక సంఘాల్లోని మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ డీపీఎం డేవిడ్ పాండే, వెలుగు ఏపీఎం భరత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనధికార బోర్డులను స్వచ్ఛందంగా తొలగించాలి

● మునిసిపల్ కమిషనర్

నరసరావుపేట రూరల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట పురపాలక సంఘం పరిధిలోని మెయిన్‌రోడ్డుల వెంట వ్యాపార ప్రకటనల కోసం మునిసిపల్ అనుమతులు లేకుండా ట్రాఫిక్‌కు అంతరాయం కలుగజేస్తూ ఏర్పాటుచేసిన బోర్డులను వాటిని ఏర్పాటు చేసిన వారు స్వచ్ఛందంగా తొలగించాలని మునిసిపల్ కమిషనర్ చెప్పారు. శనివారం పట్టణంలోని రావిపాడు రోడ్డులోగల జ్యోతినికేతన్ నుంచి కొండపల్లి హాస్పటల్ వరకు రోడ్డు మార్జిన్‌లో ఏర్పాటు చేసిన అనధికార బోర్డులను శనివారం మునిసిపల్ అధికారులు తొలగించారు.

గోదావరి ఆంధ్ర కోఆపరేటివ్ సొసైటీ శాఖ ప్రారంభం

నరసరావుపేట టౌన్, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): నరసరావుపేట పట్టణం రామిరెడ్డిపేటలో గోదావరి ఆంధ్ర కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ నూతన శాఖను శనివారం ప్రారంభించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతంలోని రైతులకు, చిన్న వ్యాపారులకు ఆర్థిక సేవలలో ఈ బ్రాంచ్ ముఖ్య భాగస్వామిగా మారుతుందన్నారు. దీని ద్వారా స్థానికులకు తక్కువ వడ్డీ రేట్లతో రుణాలు, బీమా సౌకర్యాలు, డిపాజిట్ స్కీమ్‌లు అందుబాటులోని వస్తాయన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

కృష్ణకు ఘన నివాళి



కృష్ణ చిత్రపటం నివాళులర్పిస్తున్న ఎండీ ఫారూఖ్‌బాబు తదితరులు

నరసరావుపేట టౌన్, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): స్థానిక చిలకలూరిపేట రోడ్డులో అమ్మానాన్నల ప్రేమాలయం వృద్ధుల ఆశ్రమంలో శనివారం సినీ కృష్ణ మూడోవర్ధంతిని నిర్వహించారు. టౌన్‌షైడ్ కృష్ణ, మహేష్‌బాబు యువశక్తి పట్టణ అధ్యక్షుడు ఎండీ ఫారూఖ్‌బాబు అధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆశ్రమంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంసీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి రెడ్‌బాషా, పి.వెంకటరావు, బి.కొండలరావు, పద్మాలయవేణు, దావులూరి శ్రీను, దిలీప్, ఎన్ గోపికృష్ణ, ఎం.చంద్ర, బి.మస్తాన్‌రావు, ఎన్ జయకృష్ణ, పౌలు, ఎండీ ముల్లారఫీ, షంషీర్ ఆలీ, అమీర్, మన్నేపల్లి శ్రీను, నాగూర్, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ పునరుద్ధరణతో వరిపైర్లకు నీరు

వినుకొండ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉమ్మడివరం, పిట్టంబండ గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం లేక, పంట పొలాలకు నీరందకపోవడంతో ఎండిపోతున్న వరి అనే కథనాన్ని ఆంధ్రజ్యోతిలో గత బుధవారం కథనం ప్రచురితమైంది. వెంటనే స్పందించిన కలెక్టర్ కృతికాశుక్లా విద్యుత్, వ్యవసాయశాఖల అధికారులకు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. విద్యుత్ అధికారులు విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టడంతో ఆ ప్రాంతంలోని రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

వ్యభిచార స్థావరంపై పోలీసుల దాడి

నరసరావుపేట లీగల్, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): నరసరావుపేటలో పోలీసులు శనివారం ఓ వ్యభిచార స్థావరంపై దాడి చేసి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ముందస్తు సమాచారం మేరకు మొదటి పట్టణ ఎస్ఐ అరుణ సిబ్బందితో దాడిచేసి వ్యభిచారం నిర్వహిస్తున్న రామిరెడ్డిపేటకు చెందిన పట్టెం పవన్ కుమార్, రొంపిచర్ల మండలం గోగులపాడు గ్రామానికి చెందిన పల్లె ఇజ్రాయిల్‌తో పాటు మరో మహిళను అదుపులోకి తీసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

పాఠశాల అభివృద్ధికి రూ.లక్ష విరాళం

నాదెండ్ల, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని సాతులూరు పెద్ద ఊరులోగల వెంకటప్పయ్య ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి పూర్వవిద్యార్థి, జీబీఆర్ హ్యాచరీస్ అధినేత గడ్డం బుచ్చారావు రూ.లక్ష విరాళాన్ని అందజేశారు.

సంగం పార్లర్‌లో రూ.20వేల నగదు మాయం

వినుకొండటౌన్, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): స్థానిక నరసరావుపేట రోడ్డులోని సంగం పార్లర్‌లో రూ.20 వేల నగదు చోరీకి గురైన ఘటన శుక్రవారం జరిగింది. షాపు యజమాని తిరువీధి వెంకటేశ్వర్లు టాయిలెట్‌కు వెళ్లగా గమనించిన దుండగులు కౌంటర్‌లోని నగదును దోచుకెళ్లారు. పోలీసులకు ఫిర్యాదుచేయగా కేసు దర్యాప్తు చేస్తున్నారు.